ప్రజాశక్తి

గురువారం 4 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

అప్పులు తీర్చలేక..

పాలుట్లలో రైతు ఆత్మహత్య



రాములునాయక్ (ఫైల్)

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అప్పులు తీర్చలేక.. రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన యర్రగొండపాలెం మండలంలోని పాలుట్లలో జరిగింది. గ్రామానికి చెందిన రైతు దేశవత్ రాములు నాయక్ (40) గత ఏడాది మిర్చి, పత్తి పంటలు సాగు చేశారు. అయితే పెట్టిన ఖర్చుకు తగిన దిగుబడి రాకపోవడంతో రూ.6 లక్షల వరకు అప్పులు పేరుకుపోయాయి. అప్పులు తీర్చలేని ఆవేదనతో రాములునాయక్ మంగళవారం రాత్రి గడ్డి మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను యర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం ఉదయం మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. రైతు ఆత్మహత్య సమాచారం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర నాయకులు చెవుల అంజయ్య ఆసుపత్రికి వెళ్లి మతదేహాన్ని సందర్శించి.. నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి.. సానుభూతి తెలిపారు.



ఆందోళన చేస్తున్న రైతులు

యూరియా కోసం రైతుల ఆందోళన

▲ 4లో

తీర ప్రాంత అభివృద్ధిపై

దృష్టి ఏదీ.?



- ప్రధాన ఆదాయవనరుగా మత్స్య సంపద
- టెండర్ల దశలోనే కొత్తపట్నం వద్ద హార్బర్
- కోర్టు కేసులతో వృథాగా వాన్‌పిక్ ప్రాజెక్టు..భూములు
- గతంలో ఓడరేవు వద్ద పోర్టు ప్రతిపాదన..ఇప్పుడు ప్రశ్నార్థకం
- బకింగ్‌హాం కాలువ ఆధునీకరణ పనులు ఏమయ్యాయి?
- అదిగో ఇదిగో అంటున్న 'ఒంగోలు విమానాశ్రయం'..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లాలో కీలకమైన తీరప్రాంతంలో అభివృద్ధిపై నిర్లక్ష్యమే కొనసాగుతోంది. సహజ వనరులు విస్తారంగా ఉన్న తీరప్రాంతంలో ఎలాంటి చర్యలు చేపట్టాలి, సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు ఏమిటనే దానిపై చర్చ లేదు. అధికారులు తయారుచేసే అరకొర నివేదికలూ కీలకంగా చర్చలోకి రావడం లేదు. ఉన్న తీరప్రాంతంపై ప్రభుత్వం దృష్టి కన్నా ఇప్పుడు కార్పొరేట్ల దృష్టి ఎక్కువగా ఉంది. ఇంకా చెప్పాలంటే తీరప్రాంతంలో వనరులను రానున్న కాలంలో ప్రైవేటు కంపెనీలు, సంస్థలకే అప్పగించే యత్నాలూ కనిపిస్తున్నాయి. భూముల ధరలు పెరగడంతో తీరప్రాంతంపై ఓ స్థాయి సంపన్నుల కన్నుపడింది. సాంప్రదాయ మత్స్యకారులు కూడా భవిష్యత్‌లో తీరప్రాంతంలో ఉంటారా? లేదా? అనే అనుమానం కూడా కలుగుతోంది. రిసార్ట్స్ పేరుతో టూరిజం వైపు జనం దృష్టిని మళ్లించే యత్నాలు తీవ్రమయ్యాయి. కీలకమైన ఉత్పాదక, ఉత్పత్తి రంగాలపైనా, వాటి అభివృద్ధి పైనా చర్యలు కాగితాల్లోనే ఉన్నాయి.

ప్రధానంగా మత్స్యసంపద కీలక ఆదాయవనరుగా తీరప్రాంతంలో ఉంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 102 కిలోమీటర్ల సముద్రతీరం ఉండగా ఇపుడు ప్రకాశం జిల్లా వరకు 50 కిలోమీటర్లు పొడవున ఉంది. 29 మత్స్యకార గ్రామాలున్నాయి. సముద్రంలో సాంప్రదాయంగా మత్స్యకారులు వేట సాగిస్తుంటారు. వీటితో పాటు 18,209 హెక్టార్లలో ఆక్వా చెరువులున్నాయి. 5 ప్రాసెసింగు ప్లాంట్లు, 19 ఐస్‌ప్లాంట్లు, 1 దాణా మిల్లు, 31 హాచరీస్, 12 ఆక్వా ల్యాబ్‌లున్నాయి. తీరప్రాంతంలో ఇవే కీలకంగా ఉన్నాయి. ఆక్వారంగంలో ప్రభుత్వం నుంచి ప్రాసెసింగ్ యూనిట్ పెట్టాలని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. ఇది కార్యరూపం దాల్చలేదు. ఇక రొయ్యల సాగు విస్తారంగా పెరిగినా ఎగుమతుల్లో ఒడిదుడుకుల వల్ల సంక్షోభం తలెత్తుతోంది. ఇప్పుడు ట్రంప్ సుంకాలు రొయ్యలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు సక్రమంగా లేవని రొయ్యల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రంగంపైనే విజన్ డాక్యుమెంట్లలో అభివృద్ధి ▶ 2లో

ఉత్తమ ఉపాధ్యాయులుగా

53 మంది ఎంపిక

5న ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలు ప్రకాశం భవనంలోని పీజీఆర్ఎస్ భవనంలో ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఏ కిరణ్ కుమార్ బుధవారం రాత్రి తెలిపారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా 53 మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో సన్మానించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు ప్రారంభిస్తారని చెప్పారు. ముఖ్యఅతిథులుగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి, శాసనమండలి సభ్యులు, పార్లమెంట్, రాజ్యసభ సభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ శ్రీ రొణంకి గోపాలకష్ణ, ఎస్పీ దామోదర్, డిఆర్ఒ బి. చిన్న ఓబులేసు, గుంటూరు ఆర్‌జెడి బి.లింగేశ్వరరెడ్డి, జడ్పీ సీఈఓ బి.చిరంజీవి పాల్గొంటారని పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..

హెడ్‌మాస్టర్లు..

గిద్దలూరు జడ్.పి.హెచ్.ఎస్(ప్లస్) ప్రధానోపాధ్యాయుడు ఎం. సిద్దేశ్వర శర్మ, తాళ్ళూరు మండలంలోని ఈస్ట్ గంగవరం జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయుడు వై.ఎస్.ఆర్.కె. ప్రసాద్, బేస్తవారిపేట ▶ 2లో

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా

నలుగురు ఎంపిక

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురు ఎంపికయినట్లు జిల్లా విద్యా శాఖాధికారి ఏ.కిరణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తర్లుపాడు జిల్లాపరిషత్ హైస్కూల్ హెడ్ మాస్టర్ ముత్తోజు సుధాకర్, వెలిగండ్ల మండలం మొగుళ్లూరు జిల్లాపరిషత్ హైస్కూల్‌కు చెందిన స్కూల్ అసిస్టెంట్ (పిఎస్) బి.సరోజనిదేవి, పిసిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన స్కూల్ అసిస్టెంట్ (సోషల్), జి.ఈశ్వరమ్మ, మర్రిపూడి మండలం తంగెళ్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన స్కూల్ కు చెందిన స్కూల్ అసిస్టెంట్ (హిందీ) గుంటగాని భాస్కరరావు ఎంపికయినట్లు పేర్కొన్నారు. వీరికి గురు పూజోత్సవం నాడు ఈ నెల 5న విజయవాడలో జరిగే కార్యక్రమంలో అవార్డులు ప్రదానం చేయనున్నట్లు డిఇఒ తెలిపారు.



కళాకారుల నృత్యం

విద్యార్థుల్లో ప్రతిభా వికాసానికి కళా ఉత్సవాలు దోహదం

▲ 8లో

ఉత్తమ ఉపాధ్యాయులుగా 53 మంది ఎంపిక

(మొదటిపేజీ తరువాయి)

జడ్.పి.హెచ్.ఎస్ (ప్లస్) ప్రధానోపాధ్యాయురాలు మన్నం శ్రీదేవి, పి. మహబూబ్ ఖాన్, జి.సంజీవ ఎంపికయ్యారు. ఆర్.మాలకొండయ్య, వి.సుబ్బారెడ్డి, టి.పెద్దిరెడ్డి, సిహెచ్. చెంచుపున్నయ్య, రమేష్ అవార్డులు అందుకోనున్నారు.

ఎంపికయిన స్కూల్ అసిస్టెంట్లు

వి.కొండయ్య, టి.ఇందిరాప్రియదర్శిని, బి.వి. పద్మావతి దేవి, జి.సరోజ, ఎం.శ్రీనివాసులు, ఎం.సురేష్, ఎస్‌విఎల్. నారాయణ, షేక్ కబీర్, ఇ..శ్రీనివాసులు, జి.వెంకటేశ్వర్లు, ఎస్.యామిని, డి.సుధాకరరావు, డి.విజయానంద్, ఎ.రవి కిరణ్‌కుమార్, ఎ.శ్రీనివాసులు, టి.శ్రీనివాస ప్రసాద్, వై.సుబ్బారావు, రామవత్ నాగేశ్వర నాయక్, సుభాషిణి, జి.మల్లికార్జున ఎంపికయ్యారు.

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు..

దేశావత్ వెంకటేశ్వర్లు నాయక్, ఎం. సుబ్బారావు, వి. స్వాతి, ఎం. శ్రీనివాసరావు, కె. కోటేశ్వరరావు, బి.అంజినాయక్, జె.యాకోబు, సిహెచ్.జ్యోతిర్మయి, బి.ఎన్. సురేష్‌బాబు, ఎన్. భూలక్ష్మి, ఎం.పి.యు.పి.ఎస్. తాటకులపాలెం, కొండపి మండలం, వి.చక్రధారి, బి.అనసూయ, రావులపల్లి ప్రభావతమ్మ, వెన్న చిన్న వెంకటేశ్వర్లు, వనిపెంట రమేష్, దొడ్డ పావని, జి. వెంకట గోపాలయ్య, సత్య అనసూయ, టి. అంకయ్య, ఏ.బ్రహ్మయ్య, జె. భారతి, పి.శ్రీరామశెట్టి, కె. వెంకటేశ్వరరావు ఎంపికయ్యారు.

తీర ప్రాంత అభివృద్ధిపై దృష్టి ఏదీ..?

(మొదటిపేజీ తరువాయి)

సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉత్పత్తిని పెంచాలని నిర్ణయించారు. కొత్తపట్నం వద్ద హార్బర్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించింది. రూ.392 కోట్లు మంజూరు చేశారు. దీనికి టెండర్ల ప్రక్రియ పూర్తయింది. పనులు ఇంకా మొదలుకాలేదు. దీని వల్ల శుభ్రమైన అంతర్జాతీయ ప్రమాణాలు, సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. దీని పనులు మొదలు కావాల్సి ఉంది. ఇంకా తీరప్రాంతంలో అనేక ప్రాజెక్టులూ చర్చల్లో కొన్ని.. మొదలై సగంలో మరికొన్ని ఆగాయి. 2009లో వాన్‌పిక్ ప్రాజెక్టు తెరపైకి వచ్చింది. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అప్పటి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంది. 25 వేల ఎకరాల భూములు దీనికి అప్పగించారు. తీరప్రాంతంలో ప్రభుత్వ, ప్రవేటు భూములు అప్పగించారు. అది కోర్టు కేసుల్లో ఇరుక్కుపోయింది. దాని లక్ష్యాలన్నీ నీరుగారాయి. బ్రిటీష్ కాలం నాటి బకింగ్‌హాం కాలువను మళ్లీ ఆధునీకరించి జలరవాణా మొదలుపెట్టేందుకు కేంద్రం సమాలోచనలు చేసింది. పార్లమెంటులోనూ చర్చ సాగింది. జిల్లాలో బకింగ్‌కాలువ ఆక్రమణలకు గురైంది. గతంలో చెన్నయ్‌కు ఇక్కడ నుంచి అనేక వస్తువులు రవాణా అయ్యేవని పెద్దలు చెబుతుంటారు. మళ్లీ తక్కువ ఖర్చుతో సరుకు, సముద్ర సంపదను రవాణా చేసేందుకు ఈ కాలువను ఆధునీకరిస్తామని కేంద్రం ప్రకటించింది. ఇదీ ముందుకు సాగలేదు. ఇక ఒంగోలు ఎయిర్‌పోర్టు విషయం వాన్‌పిక్ ప్రాజెక్టు మొదలైనప్పటి నుంచీ ఉంది. ఇది కూడా కలల ప్రాజెక్టుగానే మిగిలింది. తాజాగా మళ్లీ కొత్తపట్నం మండలంలోనే భూములు గుర్తించారు. దీనిపై ప్రభుత్వం భూసేకరణ చేపట్టాలి. భారీగా నిధులతో కూడుకోవడంతో విమానాశ్రయం అదిగో..ఇదిగో.. అన్నట్లుగానే ఉంది. ఒంగోలుకు విమానం ఎప్పుడొస్తుందో పాలకులే చెప్పాలి. చీరాల వద్ద ఓడరేవు ప్రతిపాదన గతంలో తెరపైకి వచ్చింది. రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి ఈ విషయం ప్రకటించారు. ఇప్పుడు అదీ మళ్లీ వినిపించడం లేదు. ఎట్టకేలకు రామాయపట్నం పోర్టు పనులు కొనసాగుతున్నాయి. ఇక టూరిజం పరంగానూ ఏమీ అభివృద్ధి లేదు. ఈ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యతిచ్చినా జిల్లాలో ఎటువంటి చర్యలూ ఆ రంగంలో మొదలుకాలేదు. బీచ్‌ల్లో పర్యాటకులకు కనీససౌకర్యాలు కూడా లేవు. ఉపాధికి కీలకంగా ఉన్న తీరప్రాంతంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఉన్న సహజవనరుల ఆధారంగా అభివృద్ధికి చర్యలు చేపట్టాలి.

మహాసభలను జయప్రదం చేయాలి

సిఐటియు పట్టణ కార్యదర్శి పందీటి రూబెన్

ప్రజాశక్తి-మార్కాపురం

సిఐటియు మార్కాపురం పట్టణ మహాసభలు ఈ నెల 5న నిర్వహిస్తున్నట్లు సిఐటియు పట్టణ కార్యదర్శి పందీటి రూబెన్ తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిఐటియు కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశానికి కె సుబ్బరాయుడు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రూబెన్ మాట్లాడుతూ మహాసభల్లో గత రెండు సంవత్సరాల కాలంలో నిర్వహించిన పోరాటాలను చర్చించుకుని, భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. సిఐటియు పట్టణ నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కార్మికులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇదే వైఖరితో ఉంటే రానున్న కాలంలో సిఐటియు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఆ పోరాటాలకు ఈ మహాసభ లో చర్చించి పలు తీర్మానాలు ఆమోదించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫీ, బి.కాశయ్య, చెన్నకేశవులు, ఎస్‌కె. నన్నేసా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రూబెన్

అమెరికా సుంకాలను వ్యతిరేకించండి : సిపిఎం

ప్రజాశక్తి - గిద్దలూరు

భారతదేశ దిగుమతులపై అమెరికా పెంచిన సుంకాలను వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి. బాలకోటయ్య తెలిపారు. స్థానిక కార్యాలయంలో సిపిఎం గిద్దలూరు శాఖ సమావేశం టి. ఆవులయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకోటయ్య పాల్గొని మాట్లాడుతూ అమెరికా, భారతీయ సరుకుల దిగుమతిపై సుంకాన్ని 50 శాతం పెంచుతూ చేసిన ప్రకటనతో మన దేశ ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. ఆక్వా, టెక్స్‌టైల్స్, గార్మెంట్స్ తదితర ఉత్పత్తుల ధరలు భారీగా పతనం అయినట్లు తెలిపారు. సముద్ర ఉత్పత్తుల్లో 40 శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుంచి జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు డి.థామస్, బి.నరసింహులు, డి.నరసింహమూర్తి, పి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బాలకోటయ్య

పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలం ముత్తరాసుపల్లిలోని మండల ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ-2 బొర్రా వెంకటరత్నం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయ హాజరు పట్టి, విద్యార్థుల హాజరు పట్టీ, మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల నోట్స్‌ను పరిశీలించారు. పాఠ్య పుస్తకాలలోని పాఠాలను చదివించి విద్యార్థుల పరిజ్ఞాన స్థాయిని పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూరియాపై వదంతులు నమ్మొద్దు : సిఐ

ప్రజాశక్తి -బేస్తవారిపేట

బేస్తవారిపేట మండలంలో యూరియా కొరత ఉందని వస్తున్న వదంతులను నమ్మవద్దని సిఐ కె. మల్లికార్జున, ఎస్ఐ రవీంద్రారెడ్డి, ఎఒ షేక్ అబ్దుల్ రఫీక్ తెలిపారు. జిల్లా ఎస్పి దామోదర్ ఆదేశాల మేరకు స్థానిక బాలాజీ ఏజెన్సీ, భ్రమరాంబికా ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాలను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఎక్కడా యూరియా కొరత లేదని తెలిపారు. రైతులకు అవసరమైన మేర యూరియా నిల్వలు ఉన్నట్లు తెలిపారు. రైతులు కంగారు పడి అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేసి స్టాక్ చేయవద్దని సూచించారు.



దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

బిజెపి నేతల ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్

ప్రజాశక్తి-మార్కాపురం

పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బిజెపి నేతలు లేనిపోని ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు ఖండించారు. నరేంద్ర మోడీ తల్లిని అవమానించారంటూ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఓట్ చోర్ కార్యక్రమాన్ని జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేయడం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ క్రమ శిక్షణ కమిటీ సభ్యులు, న్యాయవాది సయ్యద్ జావీద్ అన్వర్ ఆరోపించారు.

రాహుల్ చిత్రాన్ని చెప్పుతో కొట్టిన వారిపై కేసు నమోదు చేయాలి

పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ చిత్రపటంపై పెట్రోల్ పోసి దగ్ధం చేయడమే కాకుండా కాలి చెప్పుతో తొక్కడాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్‌ఖాన్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిఐ పి.సుబ్బారావుకు బుధవారం ఫిర్యాదు చేశారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు..



సిఐకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

చీమకుర్తి చేరుకున్న ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

ప్రజాశక్తి-చీమకుర్తి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా పరిరక్షణ సైకిల్ యాత్ర చీమకుర్తి చేరుకుంది. బుధవారం ఉప్పలపాడు నుంచి ప్రారంభమైన యాత్ర చీమకుర్తికి చేరుకుంది. ఈ సందర్భంగా పట్నంలోని ఎస్సీ హాస్టల్, బీసీ హాస్టల్, ఎస్టి గురుకుల పాఠశాల, ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల, ఎస్సీ బాలికల హాస్టలను ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించారు. ముందుగా బీసీ హాస్టల్ సెంటర్ నుంచి ఎమ్మెస్సార్ కళాశాల వరకు విద్యార్థుల సైకిల్ యాత్ర ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఆయా హాస్టల్‌లోని విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్టి గురుకుల పాఠశాల ప్రహరీ గోడ చుట్టూ పశువుల పాకలు, పశువుల వ్యర్థాల దిబ్బలు ఉండటం వల్ల విద్యార్థులు దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్నారు. ఎస్సీ బాలికల హాస్టల్‌లో తాగునీటి సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ వినోద్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం వలన విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు వివరించారు. తల్లికి వందనం పడని విద్యార్థుల వివరాలను నమోదు చేశారు. చీమకుర్తిలో ఎస్ఎఫ్ఐ మరియు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నడుస్తున్న భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జి దేవరాజు మాట్లాడుతూ ఎస్టి గురుకుల పాఠశాల చుట్టూ ఉన్న పశువుల వ్యర్థాల దెబ్బలు, పశువుల పాకలను తక్షణం తొలగించాలని, ఎస్సీ బాలికల హాస్టల్ లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు ఈ శ్రీకాంత్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు జీవి కొండారెడ్డి, పూసపాటి వెంకటరావు, బాలకోటయ్య, పల్లాపల్లి ఆంజనేయులు, కే చిన్నపరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బాబు, సైకిల్ యాత్ర నాయకులు సిహెచ్ వినోద్, వీరాస్వామి, కె.విజయ్,పాండురంగారావు ,గంగాజి, ఆనంద్, అశోక్, సాయి కుమార్‌లు పాల్గొన్నారు.



చీమకుర్తిలో ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలం పాత అన్నస ముద్రం గ్రామానికి చెంది న పచ్చిగోళ్ళ రాజు తన భార్య కొండమ్మతో కలిసి మోటర్ సైకిల్‌పై త్రిపురాం తకం వెళ్తుండగా త్రిపురాంతకం నుంచి వినుకొండ వైపు వెళ్తున్న బోలోరో వాహనం ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న మోటరు సైకిల్‌ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో మోటరు సైకిల్‌పై వస్తున్న రాజు (30), కొండమ్మ (27)లు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలిసిన వెంటనే త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అస్సాన్, యస్ఐ శివబసవరాజ్‌లు సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. తల్లిదండ్రులను కోల్పోయిన వీరిని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు కోరారు.



వివరాలు వెల్లడిస్తున్న సిఐ జగదీష్

చైన్ స్నాచర్ అరెస్టు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మహిళల మెడలో బంగారు గొలుసులు దొంగిలించిన చైన్ స్నాచర్‌ను ఒంగోలు సి.సి.ఎస్ మరియు ఒంగోలు తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సుమారు 20 లక్షల విలువైన బంగారపు వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఒంగోలు సిసిఎస్ సిఐ జగదీష్ వివరాలు వెల్లడించారు. గుంటూరు టౌన్, రత్నపూరి కాలనీ 7వ లైన్‌కు చెందిన తాళ్లూరి రాజ్‌కుమార్ డెలవరీ బాయ్‌గా పనిచేసుకుంటూ సొంతంగా దుస్తుల దుకాణం పెట్టుకోవాలని అనుకున్నాడు. ఆర్థిక ఇబ్బందుల వల్ల సోషల్ మీడియాలో చైన్ స్నాచింగ్ చేసే విధానం చూసి తాను కూడా చైన్ స్నాచింగ్ చేసి డబ్బులు సంపాదించాలని భావించాడు. మొట్టమొదటి సారిగా తెనాలిలో రెండుసార్లు చైన్ స్నాచింగ్ చేయటానికి ప్రయత్నించి విఫలమయ్యాడు. తర్వాత బాపట్లలో స్నాచింగ్ చేసి బంగారం దొంగించారు. చీరాల టౌన్లో మేడవారి వీధి బొమ్మలతోట దగ్గర మహిళ మెడలో బంగారు గొలుసు దొంగలించారు. ఒంగోలు టౌన్‌లో మంగమూరు రోడ్, లేడీస్ హాస్టల్ దగ్గర మహిళ మెడలో బంగారు గొలుసు దొంగలించారు. వినుకొండ టౌన్ మెయిన్ బజార్‌లో పూర్ణచంద్ర రావు గోల్డ్ షాప్ దగ్గర మహిళ మెడలో బంగారు గొలుసు, నల్లపూసల దండ దొంగలించారు. వీటిపై పోలీసులు కేసులు నమోదు చేసి.. దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 3న గవర్నమెంట్ ఐటిఐ, ఒంగోలు వద్ద అరెస్టు చేసి నిందితుడి నుంచి బంగారపు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేయటంలో అత్యంత ప్రతిభ కనపరిచి, చోరీ కాబడిన సొత్తును రికవరీ చేసిన ఒంగోలు సి.సి.ఎస్ సిఐ జగదీష్, ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, తాలూకా ఎస్సై ఫిరోజ్, సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ అభినందించారు.

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

డీఎస్పీ సాయి ఈశ్వర యశ్వంత్

ప్రజాశక్తి-కొండపి

కొండపి సర్కిల్ పరిధిలోని పెండింగ్ కేసులను త్వరతగతిన పూర్తి చేయాలని కొండపి సర్కిల్ సిఐ సోమశేఖర్, ఎస్ఐ ప్రేమకుమార్‌కు సూచించారు. బుదవారం నాడు కనిగిరి డిఎస్పీ వార్షిక తనిఖీలో భాగంగా కొండపి పోలీస్ స్టేషన్ మరియు కొండపి సర్కిల్ ఆఫీస్ ను ఇన్స్పెక్షన్ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా కనిగిరి డిఎస్పీ మాట్లాడుతూ రికార్డులను, కేసు లను పరిశీలించి పెండింగ్ కేసులను త్వరతిగతిన పూర్తి చేయాలని కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్‌కి పలు సూచనలు చేసి రికార్డ్స్ పై సంతృప్తి వ్యక్తం చేయడమైనది. అలాగే కొండపి మండల మహిళా పోలీస్‌లకి గ్రామంలో జరిగే అసాంఘిక కార్యక్రమాల పట్ల వెంటనే సమాచారము ఇవ్వాలని, అసాంఘిక కార్యక్రమాలు చేసేవారిపట్ల, శాంతి భద్రతలకి విఘాతం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. కొండపిలో ట్రాఫిక్‌పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కొండపి పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండపి సర్కిల్ సిఐ సోమశేఖర్, కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి కనుమళ్ల రహదారిపై జరిగింది. ఎస్ఐ బి.మహేంద్ర తెలిపిన వివరాల మేరకు.. కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామానికి చెందిన అంబటిపూడి రామారావు (40)ను గుర్తు తెలియని వాహనం ఢీకొంది. 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. బుధవారం ఒంగోలు రిమ్స్ నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

ప్రజాశక్తి-పొదిలి

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగిన ప్రమాదంలో వృద్ధుడికి తీవ్రంగా గాయాలైన సంఘటన బుధవారం మధ్యాహ్నం జరిగింది. సుమారు రెండున్నర గంటల సమయంలో ఒంగోలు నుంచి మార్కాపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు అవుట్ గేట్‌లో నుంచి బయటకు వస్తుండగా ఎడమవైపు మలుపులో వేప చెట్టు కింద కూర్చున్న రోజువారీ బిక్షాటన చేస్తున్న ఒక వృద్ధుడు ఆదమరచని నిద్రిస్తూ ఉండగా డ్రైవర్ గమనించకపోవడంతో కాళ్ల పైకి వెనుక టైర్లు ఎక్కడంతో తీవ్రంగా గాయపడ్డాడు. డ్రైవర్, కండక్టర్లు బస్సును పక్కన ఆపి వృద్ధుడిని ఆటోలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



ఎస్పీ మొక్క అందజేస్తున్న ఏఆర్ అదనపు ఎస్పీ

ఎస్పీని కలిసిన ఏఆర్ అదనపు ఎస్పీ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జిల్లా ఏ.ఆర్. విభాగం నూతన అదనపు ఎస్పీ కొల్లూరు శ్రీనివాసరావు బుధవారం జిల్లా ఎస్పీ గారి కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కొల్లూరు శ్రీనివాసరావు ముందుగా తన ఛాంబర్‌లో జిల్లా ఏ.ఆర్. అదనపు ఎస్పీగా బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీని కలిశారు. కడప జిల్లాలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతి పొందిన ఆయన, అడిషనల్ ఎస్పీగా ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. 1991 బ్యాచ్‌కు చెందిన శ్రీనివాసరావు గారు గతంలో నెల్లూరు, విజయవాడ, హైదరాబాద్, వైజాగ్, తిరుపతి, ఒంగోలు పిటిసి, కర్నూలు మరియు కడపలలో వివిధ హోదాల్లో పనిచేశారు.



వైద్యశాల సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

పీసీపల్లి వైద్యశాలలో ఎమ్మెల్యే తనిఖీ

ప్రజాశక్తి-పీసీపల్లి

పీసీపల్లి వైద్యశాలను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్య వైశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యషిత మాట్లాడుతూ ఆసుపత్రి భవనాలు వర్షాకాలంలో తడిసి ముద్ద అవుతున్నాయని, మందులు కూడా తడిసిపోతున్నాయని శ్లాబ్ కింది భాగం తేమతో నిండి బురదమయంగా ఉందని తెలిపారు. సిబ్బంది నివాసం కోసం ఏర్పాటు చేసిన గదులు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్నాయనారు. వైద్య సేవలు నిర్వహిస్తున్న భవనాలలో కిటికీలు లేకపోవటం వలన బయటనుండి నుంచి తేళ్లు వచ్చే ప్రమాదం ఉందని కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. అదే విధంగా వైద్యశాలలో ఆక్సిజన్ కాన్ సెంట్రేటర్ లేకపోవడంతో రోగులకు మెరుగైన వైద్యం చేయలేకపోతున్నాను తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే అక్కడకక్కడే జిల్లా, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడారు. ఆక్సిజన్ పరికరం త్వరలోనే పంపిస్తామని తెలిపారు. కొత్త భవనాలు ప్రభుత్వం మంజూరు చేసే లోపు దాతలు సహకారంతో ప్రస్తుతం వినియోగిస్తున్న భవనాలకు కొంత మరమత్తులు చేయిస్తామని తెలిపారు. వీరి వెంట హెల్త్ సూపర్వైజర్ రేణుక దేవి, వైద్య శాఖ సిబ్బంది ఉన్నారు.

రైతులు అధిక దిగుబడులు సాధించాలి

జిల్లా వనరుల కేంద్రం ఎఒ వి.వెంకటశేషమ్మ

ప్రజాశక్తి- పామూరు

పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధిం చవచ్చునని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి వి. వెంకట శేషమ్మ తెలిపారు. పామూరు మండలం రావి గుంటపల్లి గ్రామంలో ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి రాష్ట్రీయ కషి వికాస్ యోజన-2025 క్రింద ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే పంటలలో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట శేషమ్మ మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, జొన్న, మొక్కజొన్న, సజ్జ, రాగి, కొర్ర, పెసర, మినుము, మిరప పంటల సాగులో విత్తనం వేసే దగ్గర నుంచి పంట కోత వరకూ చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. స్థానిక మండల వ్యవసాయాధికారి టి. అబ్రహం లింకన్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలు, విత్తన సరఫరా, పంటల బీమా, ఈ క్రాప్ నమోదు అంశాల గురించి వివరించారు. అనంతరం వివిధ పంటల సాగులో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులు గురించి ముద్రించిన కరదీపికలను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని గొట్లగట్టు గ్రామానికి చెందిన ఎల్లూరి రాకేష్(19) విద్యుత్ షాక్‌తో బుధవారం మృతి చెందారు. రాకేష్ నాగంపల్లిలో చర్చి పండుగ సందర్భంగా స్టేజి ఏర్పాటు చేసేపనిలో భాగంగా నేల మీద ఉన్న పైపులను పైకి ఎత్తడంతో పైనున్న విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ షాక్ గురయ్యారు. మరొకరికి గాయాలు అయ్యాయి. రాకేష్‌ను పొదిలి హాస్పిటల్ తీసుకెళ్లే క్రమంలో మృతి చెందారని బంధువులు తెలిపారు. చేతికంది వచ్చిన కొడుకు చేజారి పోవటంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. పోలీసులు పంచనామా నిమిత్తం పొదిలి ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.



రాకేష్ మృతదేహం



చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

విశాఖపట్నంలోని ఈస్ట్ కోస్ట్ మ్యారిటైం అండ్ లాజిస్టిక్ సమ్మిట్లో సిఎం చంద్రబాబును శాసన సభ్యులు ఎంఎం కొండయ్య మర్యాద పూర్వకంగా బుధవారం కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. చీరాల అభివృద్ధి, ప్రజల ఆర్థిక స్థితిగతులు, చీరాల పోర్ట్ ప్రాజెక్టు వివరాలు ఆయనతో చర్చించారు. పోర్ట్ ఏర్పాటుతో తీరప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు వ్యాపార, వాణిజ్య రంగాల్లో కొత్త అవకాశాలు లభిస్తాయని వివరించారు. చీరాల పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, రహదారులు, త్రాగునీటి సదుపాయాలు, పారిశ్రామిక వృద్ధి వంటి అనేక అంశాలు సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు, లాజిస్టిక్స్ రంగంలో మరిన్ని పెట్టుబడులు తీసుకురావాలని కోరారు. తన ప్రతిపాదనలపై సిఎం సానుకూలంగా స్పందించారని ఎంఎల్ఎ తెలిపారు. చీరాల ప్రాంతం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పోర్టు పనులు వేగవంతం చేసే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ప్రజాశక్తి సిబ్బంది

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడిలో ప్రజాశక్తి దినపత్రిక ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను బుధవారం సన్మానం చేశారు. ఎంఇఒ గోపి అధ్యక్షత వహించిన సభలో ఎంపిడిఒ జావెద్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు ఎక్కువ మంది ఉంటారు కనుక వారిని జ్ఞానవంతులుగా చేయడం అందరి భాధ్యతని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మానించడం గొప్ప విషయం అన్నారు. ఎస్‌సిఆర్‌పి సొసైటీ నియోజకవర్గ కన్వీనర్ రాము మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిస్వార్థంగా అందరికి విద్య నేర్పాలని కోరారు. ఉత్తమ ఉపాధ్యాయులు ఎం రాఘవరెడ్డి, కె రామమోహనరావు, కామేపల్లి రామ తులసి, జ్యోతికుమారిని ప్రజాశక్తి సిబ్బంది శాలువాలు పూలతో సత్కరించారు. సన్మాన గ్రహీతలు స్పందిస్తూ ఈ సన్మానం తమ భాధ్యతను మరింత పెంచిందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ పిటివి కృష్ణ, డిఆర్డిఎ వెలుగు ఎపిఎం వెంకట్రావు, ఉపాధ్యాయులు శారద, ఆదిలక్ష్మి, కొండమ్మ, సిఆర్ఎంటి ప్రేమ్ కుమార్, ఎంఐఎస్ కో ఆఆర్డినేటర్ ఎం జీవన్, శ్రీను పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి మంజూరు

ప్రజాశక్తి - చీరాల

అనారోగ్య సమస్యతో బాధపడుతున్న కొత్తపేట గ్రామానికి చెందిన షేక్ నాగూర్ మీరా వైద్య ఖర్చుల నిమిత్తం శాసన సభ్యులు కొండయ్య సిఫార్సుతో రూ.3లక్షలు సిఎం సహాయ నిధి మంజూరు చేశారు. మంజూరైన సిఎం సహాయ నిధి ఎల్‌ఓసిలను బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ సిఎం సహాయ నిధి పేదల వైద్యానికి బరోసా అన్నారు. కార్పొరేట్ వైద్యానికి ఎంత ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

ఇతర పనులతో బోధనకు దూరం: యుటిఎఫ్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వ అమలు చేస్తున్న బోదనేతర కార్యక్రమాల ద్వారా బడిలో పిల్లలు విద్యకు దూరమవుతున్నారని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక యుటిఎఫ్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభమై 45 రోజులు గడుస్తున్నప్పటికీ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఒక అక్షరం బోధించేందుకు అవకాశం లేకుండా బోధనేతర కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. వారం రోజులపాటు యోగా, 15 రోజులపాటు పిటీఎం, అసెస్మెంట్ బుక్స్ పేరిట ఇప్పుడు పిల్లలకు అక్షరాల రాకుండా చేసిందన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలపై ప్రభుత్వం కేటాయించడం వలన విద్యార్థులకు విద్యాబోధన చేయలేక పోతున్నామని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగయ్యే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు

దీనిని యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. దీని కొరకై నెంబర్ 8 నుండి 12 వరకు రణభేరి పేరిట రాష్ట్రవ్యాప్తంగా జాత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలల్లో పరిశీలించి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికై పోరాటాలు, ఆందోళన బాట చేపట్టనున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు అందరినీ సమీకరించి విద్యా రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలు ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలపై విద్యా కమిషనర్‌ను కలిసి విన్నవించనున్నట్లు చెప్పారు. బోధనేతర కార్యక్రమాలు అన్నింటిని, యాప్‌ను బహిష్కరించి ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 14 నెలలు గడుస్తున్నప్పటికీ ఉపాధ్యాయులకు అందవలసిన వేతన బకాయిలు, పిఆర్సీలు వంటివి నేటికీ అమలు జరగలేదని, వెంటనే ఐఆర్, డిఎలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి అక్టోబర్ 7న అన్ని జిల్లా కేంద్రాల్లో, అక్టోబర్ 22న రాష్ట్రవ్యాప్తంగా చలో విజయవాడ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం స్పందించి అన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు, వి సురేష్ కుమార్, అల్తాఫ్ హుస్సేన్, ఎం విజయ్ కుమార్, మహమ్మద్ షంషేర్ అలీ, ఏకాంబరాచారి, జెపి పున్నయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సూపర్ హిట్

ప్రజాశక్తి - వేమూరు

మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. కూటమి ప్రభుత్వ విజయాలు నమోదు చేసుకున్న సందర్భంగా స్థానిక ఎన్‌టిఆర్ పుర వేదిక వద్ద విజయోత్సవ సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి సంక్షేమ పథకాలు ప్రభుత్వం హామీ ప్రకారం విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో రూ.వెయ్యి పెన్షన్ పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని, కానీ చంద్రబాబు అధికారానికి వచ్చిన వెంటనే హామీ ఇచ్చిన రోజు నుండి అమలు చేసినట్లు తెలిపారు. మహిళల సామాజిక, ఆర్థిక స్థితి మెరుగు పర్చడమే టిడిపి లక్ష్యం అన్నారు. సిఎం చంద్రబాబు మహిళా సాధికారత కోసం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, యువత,



ర్యాలీలు పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు

ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించారని చెప్పారు. ఈ పథకం వల్ల ప్రతి కుటుంబానికి నెలకు రూ.వెయ్యి నుండి రూ.1500 వరకు ఆదా అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏటా సుమారు రూ.1,942 కోట్లు ఖర్చుచేసి ఈ పథకాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ద్యార్థినులు, ఉద్యోగినులు, గ్రామీణ మహిళలు ఎక్కువగా లాభపడతారని అన్నారు. సభలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ఆందోళన

ప్రజాశక్తి - రేపల్లె

తీర ప్రాంతంలో రైతులకు యూరియా అందడం లేదని, అవసరానికి సరిపడా యూరియా పంపిణీ చేయాలని కోరుతూ ఎఎంసి ఎదుట రైతులు బుధవారం ధర్నాకు దిగారు. మార్కెట్ యార్డు గోడౌన్ షెల్టర్ మూసి ఉండటంతో రైతులు నిరసన తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూరియా ఎప్పుడు వస్తుంది, స్టాక్ ఉందా లేదా అని చెప్పే అధికారులు లేరని వాపోయారు. గోడౌన్ ముందు నోటీసు బోర్డు లోనైనా యూరియా గురించి రాయకపోవటం విచారకరమని అన్నారు. రైతులు వరి నాట్లు వేసి రెండు నెలలు గడుస్తున్నప్పటికీని రైతాంగానికి యూరియా అందించటంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, రైతులకు వెంటనే యూరియా అందించాలని రైతులు నినాదాలు చేశారు. సొసైటీకి వచ్చిన నిల్వలు స్వల్పంగా ఉండడంతో ఒక రైతుకు ఒక బస్తా యూరియా మాత్రమే పంపిణీ చేస్తున్నారు. దీనిపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కోసం ఉదయం 8గంటలకే సొసైటీ కార్యాలయానికి చేరుకుని బారులు తీరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూరియా కొరత తీర్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

దాతల సహకారంతో పాఠశాలకు సౌకర్యాలు

ప్రజాశక్తి - కారంచేడు

దాతల సహకారంతో పాఠశాలకు సౌకర్యాలు అందించడం హర్షించదగ్గ విషయమని డిఇఒ ఏసు పురుషోత్తం అన్నారు. స్థానిక వైఎన్‌ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో వివిధ కార్యక్రమాలను ఆయన బుధవారం ప్రారంభించారు. పాశాల తిరిగి ప్రారంభించడానికి ముందు రూ.12 లక్షలతో అభివృద్ధి చేశారని అన్నారు. పాఠశాల విద్యార్థుల రవాణా కోసం అమెరికా డల్లాస్ లో స్థిరపడిన రాయినీడి మురళీకృష్ణ రూ.33 లక్షల విలువైన బస్సు ఇవ్వటం మంచి పరిణామం అన్నారు. ఇలాంటి సహాయ సహకారం కారంచేడులోనే చూస్తున్నానని ప్రశంసించారు. ప్రవాస భారతీయురాలు గంటా పద్మజ మాట్లాడుతూ తాను ఇదే పాఠశాల్లో చదువుకొని అమెరికాలో స్థిరపడ్డానని చెప్పారు. విద్యార్థులు ఇష్టంగా చదువుకుంటే తన భవిష్యత్తు ఉన్నత దిశగా మారుతుందని అన్నారు. ఇదే పాఠశాల్లో చదివి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో ఎక్కిన వ్యక్తులు ఉన్నారని, ఆయన ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ నాయుడమ్మ అని గౌతమ బుద్ధ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ రాఘవయ్య అన్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతు



బస్సు ప్రారంభిస్తున్న డిఇఒ పురుషోత్తం

న్న 360 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతల బట్టలు అందించారు. ఈ బట్టలను హైదరాబాదులో నివాసం ఉంటున్న స్మైల్ ఫౌండేషన్ సంస్థ నుంచి గేరా అనిల్ కుమార్ సమకూర్చారని తెలిపారు. విద్యార్థుల ప్రయాణానికి దాతలు ఇచ్చిన బస్సుకు డిఇఒ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో చీరాల డిప్యూటీ డిఇఓ గంగాధరరావు, ఎంఈఓ మెలబంటి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం సామ్రాజ్యం, పాఠశాల మాజీ కరస్పాండెంట్ రఘుబాబు, గౌతమ బుద్ధ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు చుండూరి రామయ్య పాల్గొన్నారు. ఉపాధ్యాయులు మురళి, పావులూరి శ్రీనివాసరావు, శ్రీరామ కృష్ణలను డిఇఒ సన్మానించారు.



రైతులను సన్మానిస్తున్న రోటరీ ప్రతినిధులు

రోటరీ ఆధ్వర్యంలో రైతులకు సన్మానం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఆధునిక పద్ధతులతో వ్యవసాయమే జీవనాధారంగా మలుచుకొని సాగు చేస్తున్న ఆరుగురు రైతులను రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాదాల సాంబశివరావు, చెరుకూరి నాగేశ్వరరావు, గాండీవ రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు పెంట్యాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నాగబోయిన సాంబశివరావు, ఉప్పలపాటి సుబ్బరాజు, దొడ్డా సాంబయ్య, చింతనిప్పుల వీరరాఘవులు, డీ కోటయ్య, షేక్ జిలానిలను రోటరీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించి రైతులు కొత్త పద్ధతులతో వ్యవసాయం చేస్తే మంచి దిగుబడులు పొందవచ్చని సన్మాన గ్రహీతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, మాజీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, ఇంటూరి ఆంజనేయులు, జాష్టి సాంబశివరావు, చెన్నుపాటి బసవ రాములు, షేక్ ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

5, 6 తేదీల్లో జాతీయ కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని సింగరకొండలో అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యవర్గ సమావేశం ఈనెల 5, 6వ తేదీల్లో రెండు రోజులపాటు సింగరకొండలోని వేమారెడ్డి సేవా సమితి ఫంక్షన్ హాలులో జరుగుతుందని ప్రెసిడెంట్ కొండలరావు తెలిపారు. 20 రాష్ట్రాల నుండి 150 మంది చిన్న, మధ్య తరహా పత్రిక సంపాదకులు హాజరుకానున్నట్లు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాజీ మంత్రి దగ్గుపాటి వెంకటేశ్వరరావు, కలెక్టర్ వెంకట మురళి, రైతు నేస్తం సంపాదకులు పద్మశ్రీ వై వెంకట్రావు హాజరుకానున్నట్లు తెలిపారు. అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు కెడి చందోలు అధ్యక్షత వహిస్తారని తెలిపారు.

మంచినీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలోని బాప్టిస్ట్‌పాలెం వాసులు మంచినీటి కోసం బుధవారం రాత్రి రోడ్డెక్కారు. గత వారం రోజులుగా వాడుక నీరు, మంచినీరు లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని మహిళలు ఆవేదన వెలిబుచ్చారు. రాస్తారోకోతో ఒంగోలు-కర్నూలు జాతీయ రహదారిపై ధర్నాకు దిగడంతో ట్రాఫిక్ తీవ్రంగా అంతరాయం కలిగింది. దాదాపు కిలోమీటరు మేర వాహనాలు నిలిచి పోయాయి. విషయం తెలుసుకున్న ఎస్సై వేమన సంఘటన స్థలానికి చేరుకొని మహిళలకు సర్దిచెప్పారు.



రాస్తారోకో చేస్తున్న మహిళలు

మహిళా సంక్షేమ చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మహిళా వద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తి కార్యక్రమం అమలులో భాగంగా ప్రత్యేక అవగాహన సదస్సులు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 2 నుంచి 12 వరకు జరుగుతున్న ఈ కార్యక్రమాల భాగంగా, బుధవారం ఒంగోలు ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సువర్ణ మాట్లాడుతూ -పని ప్రదేశాలలో మహిళలు ఎదుర్కొనే లైంగిక వేధింపులు నివారణలో పోషణ ఆక్ట్ ముఖ్యపాత్ర వహిస్తుందని వివరించారు. ఇటువంటి సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు చట్టబద్ధమైన రీతిలో పరిష్కారం పొందే అవకాశాలు స్పష్టంగా తెలియజేశారు. మహిళలు, బాలికలు ఎదుర్కొనే సమస్యలను చట్ట పరిధిలో ఎలా ఎదుర్కోవాలో, పరిష్కరించుకోవాలో వివరించారు. అదేవిధంగా మిషన్ శక్తి మరియు మిషన్ వాత్సల్య కార్యక్రమాల కింద లభించే సేవలు, సదుపాయాల గురించి కూడా అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఒంగోలు అర్బన్ సిడిపిఓ అంజమ్మ, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ జ్యోతి సుప్రియ, డిసిపిఓ దినేష్, డివిసి లీగల్ కౌన్సిలర్ గార్గేయి, అంగన్వాడీ సూపర్వైజర్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికలకు రక్షణ అవసరం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సంవత్సరాల లోపు బాలికల శారీరక, మానసిక, సామాజిక అభివద్ధి రక్షణ అత్యంత ప్రాముఖ్యం అని యస్. సువర్ణ అన్నారు.ప్రకాశం జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ, సాధికారిత విభాగం ఆధ్వర్యంలో బుధవారం నాడు 10 డేస్ స్పెషల్ అవేరనెస్ క్యాంపెయిన్స్ లో భాగంగా ఒంగోలు పీవీఆర్ గర్ల్స్ హై స్కూల్ లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల హక్కులు, ఆరోగ్యం, భద్రత, విద్య, పోషణ, నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై దృష్టి పెట్టి విద్యార్థినులకు మార్గదర్శకత్వం అందించారు. బాల్య వివాహాలను అరికట్టడం, శారీరక వేధింపుల నుండి రక్షణ, జీవిత నైపుణ్యాల పెంపకం, సమాజంలో నాయకత్వ లక్షణాల పెంపొందింపు వంటి విషయాలను వివరించారు.కార్యక్రమంలోనోడల్ ఆఫీసర్ (ఎంవీఎస్) ఆర్. ఇమంజాలిన్, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి. దినేష్ కుమార్, స్కూల్ ప్రిన్సిపాల్, క రాజ్యలక్ష్మి, అవుట్ రిచ్ వర్కర్ డి. శామ్యూల్ రాజ్, అలాగే స్కూల్ టీచర్లు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

'ఆంధ్రకేసరి'లో 'స్వచ్ఛాంధ్ర'

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రాణవాయువును విరివిగా పొందాలంటే ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో మొక్కలు నాటాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి పిలుపునిచ్చారు. బుధవారం నాడు యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయనతో పాటు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.నిర్మలా మణి తదితరులు మొక్కలు నాటారు.మొక్కలు కార్బన్ డయాక్సైడ్‌ను స్వీకరించి జీవజాలానికి ప్రాణవాయువును అందిస్తాయని వీసీ మూర్తి తెలిపారు. రిజిస్ట్రార్ హరిబాబు మాట్లాడుతూ మొక్కలు పరిశుభ్రమైన గాలిని అందించడమే కాకుండా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్షిప్ కు ఈ నెల 4 నుంచి ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాకాధికారి ఎ కిరణ్ కుమార్, డిసిఇబి సెక్రటరీ ఎం శ్రీనివాసరావు బుధవారం నాడు ఒక ప్రకటన లో తెలిపారు. దీనికి డిసెంబర్ 7, 2025న పరీక్ష నిర్వహిస్తారని, పరీక్షకు సంబంధించిన ఆన్లైన్ దరఖాస్తులు సెప్టెంబర్ 4 నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంటాయని వారు ప్రకటించారు. 8వ తరగతి చదువుతున్న, కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.5 లక్షల లోపు ఉన్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని తెలిపారు. ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.100 లు, ఎస్సీ, ఎస్టి విద్యార్థులకు రూ.50 లు పరీక్ష రుసుము చెల్లించాలన్నారు. దరఖాస్తు సమయంలో ధవపత్రాలు అవసరం లేకపోయినా, పరీక్ష రోజున తప్పనిసరిగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. రుసుము చెల్లింపులు ఎస్ బిఐ లింక్ ద్వారా మాత్రమే చేయాలని అధికారులు తెలిపారు. పూర్తి వివరాలు వెబ్‌సైట్ లేదా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో లభ్యమవుతాయని తెలిపారు.

ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో గల దక్షణము బజారులో బుధవారం ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు అమ్ముతున్న దుఖాణాల పై ముమ్మరముగా దాడులు నిర్వహించి పెద్ద మొత్తములో ప్లాస్టిక్ కవర్లు మరియు గ్లాసులను పట్టుకున్నారు. షాపు యజమానులకు రూ.9 వేలు అపరాద రుసుము విధించారు. పెద్ద మొత్తంలో పట్టుబడిన ప్లాస్టిక్ గ్లాసులు మరియు ప్లాస్టిక్ కవర్లును నిరుపయోగం చేయటం, రీసైక్లింగ్ కు పంపించారు. ఈ డ్రైవ్‌లో నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, శానిటరీ సూపర్ వైజర్ మరియు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

యూరియా అక్రమ నిల్వలపై

పీడీ యాక్ట్‌తో కఠినచర్యలు

- బాపట్ల జిల్లాలో కొరత లేదు
- కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి స్పష్టం చేశారు. అక్రమంగా యూరియాను నిల్వ చేసి, కత్రిమ కొరత సష్టించి రైతులను భయభ్రాంతులకు గురిచేసే వారిపై పీడీ యాక్ట్‌తో సహా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెప్టెంబర్ నెలలో జిల్లాకు 6,759 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రభుత్వం 6,759 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసే దానికి సిద్ధంగా ఉన్నదని కలెక్టర్ వివరించారు. ఈ యూరియాలో 70 శాతం మార్క్‌ఫెడ్ ద్వారా, 30 శాతం ప్రైవేట్ డీలర్ల ద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రైతు సేవా కేంద్రాల వారీగా సాగు విస్తీర్ణం, యూరియా అవసరం, ప్రస్తుత నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి పంపాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ-పంట, భూ రికార్డులు, రైతుల ఆధార్ కార్డు ఆధారంగానే యూరియా పంపిణీ జరుగుతుందని ఆయన వెల్లడించారు. రైతు సేవా కేంద్రంలో అవసరానికి తక్కువ నిల్వలు ఉంటే, సమీపంలోని కేంద్రం నుండి వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ సమయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వోలు పర్యవేక్షణ తప్పనిసరని, దీనిపై మండల వ్యవసాయ అధికారి, తహసీల్దార్ నిరంతర పర్యవేక్షణ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీతో పాటు బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారులందరూ పాల్గొన్నారు. రైతులకు ఎరువులు అందడంలో సమస్యలు తలెత్తితే వెంటనే తెలియజేయడానికి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కాల్ సెంటర్ 8247040131 ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

టిడిపి నాయకులకు రాష్ట్ర స్థాయి పదవులు

రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లుగా పర్చూరు, కారంచేడు నేతలు

ప్రజాశక్తి- కారంచేడు



శ్రీహరి



షంషుద్దీన్

తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన నేతలకు బుధవారం నాడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సుతో కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించింది. పర్చూరు కారంచేడు మండలాలకు చెందిన ఇద్దరు నేతలకు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు గా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. కారంచేడు మండల అధ్యక్షుడు తిరుమల శెట్టి శ్రీహరి ని ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ రాష్ట్ర డైరెక్టర్ గానూ, పర్చూరు మండల అధ్యక్షుడు షేక్ శంషుద్దీన్ ను ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులైన ఇద్దరు నేతలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందనలు తెలిపారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్థానిక గుంటూరు రోడ్డులోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ చాపల శాంతకుమారి ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా ప్రతి నెల మొదటి గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా సుమారు 250 నుంచి 400 మంది ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకుంటున్నారు. ఉచిత వైద్య శిబిరంలో థైరాయిడ్, షుగర్, బిపి, హిమోగ్లోబిన్, ఈసిజి, పాదాలు, నరాల స్పర్శ పరీక్ష, పల్మోనరీ ఫంక్షన్ టెస్ట్ (పిఎఫ్‌టి) - ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నామని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల

పంపిణీకి కమిటీలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని పురస్కరించుకొని 2025 సంవత్సరం ఉపాధ్యాయ ఉత్తమ టీచర్ అవార్డుల పంపిణీ కోసం జిల్లా విద్యా శాఖ పలు కమిటీలు ఏర్పాటు చేసింది. కమిటీ సభ్యులతో జిల్లా విద్యాధికారి ఎ కిరణ్ కుమార్ బుధవారం నాడు ఉపాధ్యాయ దినోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రకాశం భవన్ లో స్పందన హాలులో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిఇఒ కోరారు. జిల్లా లోని జిల్లా పరిషత్, మున్సిపల్, మండల పరిషత్, ఎయిడెడ్, మోడల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ గురుకులాలు, కేజీబీవీలు, డైట్ కాలేజీలు, ఏపీ గురుకులాల టీచర్ల నుంచి వచ్చిన

దరఖాస్తులు పరిశీలించి విద్యాశాఖ మార్గదర్శకాలప్రకారం 30 మంది ఎస్ జిటిలు, 20 మంది స్కూల్ అసిస్టెంట్లు, 10 మంది హెడ్ మాస్టర్లను ఉత్తమ ఉపాధ్యాయులుగా కమిటీ ఎంపిక చేసింది. అవార్డు కు ఎంపికైన ఉపాధ్యాయులకు సెప్టెంబరు 5న రూ.20 వేల నగదు పురస్కారం, ప్రశంస పత్రం అందజేయనున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరంజనేయస్వామి చేతుల మీదుగా అవార్డుల పంపిణి కార్యక్రమం ఉంటుంది. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ,ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, పలువురు ఎంఎల్సి లు, శాసన సభ్యులు హాజరువుతారు. దీనికి డిసిఇబి సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, ఎంఇఒ లు టి కిషోర్ బాబు, బి నాగేంద్ర వదన్, కె శివాజీ, ఇ వి రమణయ్య, టి బాలాజీ, డి రామిరెడ్డి, వి గిరిధర్ శర్మ మరో 7గురు హెడ్ మాస్టర్ల తో ఆహ్వాన కమిటీ ని నియమించారు. డిస్ట్రిక్ట్ సైన్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ తో పాటుమరో 14 మంది స్కూల్ అసిస్టెంట్ల తో ఆర్గనైజింగ్ కమిటీ ని ఏర్పాటు చేశారు. కాగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ మహమ్మద్ హాజీరా బేగం మరో ఏడుగురు పిడిలు ముగ్గురు పిఇటి లతో డిసిప్లినరి కమిటీని ఏర్పాటు చేసి భాద్యతలు అప్పగించారు.

పరిశ్రమలకు ఊరట

రూ.3.25 కోట్లు రాయితీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జిల్లాలోని వివిధ పరిశ్రమలకు చెందిన 149 క్లెయిములపై రూ. 3.25 కోట్ల రాయితీ లను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మంజూరు చేశారు. బుధవారం ఆమె అధ్యక్షతన జరిగిన జిల్లా పరిశ్రమలు-ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను గడువు తేది వరకు వేచి ఉండకుండా, త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలకు సమయానికి ప్రోత్సాహకాలు అందితేనే కొత్త పెట్టుబడులు ఆకర్షితమవుతాయని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా రాంప్ (ఆర్ఎంఎ పి) పథకం కార్యక్రమాలను ప్రతి నియోజకవర్గంలో నిర్వహించాలని జిల్లా పరిశ్రమల కేంద్ర జనరల్ మేనేజర్ బి శ్రీనివాసరావుకు సూచించారు. పిఎంఇజిపి పథకం కింద వచ్చిన దరఖాస్తులను ఆలస్యం చేయకుండా బ్యాంకులకు పంపాలని ఆమె పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయిలో కొత్త పారిశ్రామికవేత్తలు ముందుకు రావడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఏపీ సిపిడిసిఎల్ ఎస్.ఈ. వెంకటేశ్వర్లు, నాబార్డ్ డిడిఎం రవికుమార్, ఎల్‌డిఎం రమేష్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న వెంకట్రావు

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి - చీరాల

స్థానిక శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో మహిళా మండలి ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఎపి రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ సహకారంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరావు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ వ్యాధితో బాధపడుతున్న వారిని వివక్షత లేకుండా సమాజంలో కలిసిపోవాలని అన్నారు. క్షయవ్యాధి, సుఖవ్యాధులు, చెడు వ్యసనాలు, డ్రగ్స్, మాదకద్రవ్యాల అలవాట్లపై అవగాహన కల్పించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ యాక్ట్ 2017, ఎఆర్టీ మందులు, ఎపి శాక్స్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి విద్యార్థులకు సమాచారం అందించారు. కార్యక్రమంలో ఎండీ సీహెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ శ్యాం ప్రసాద్, వరప్రసాద్, అధ్యాపక బృందం, ఔట్ రీచ్ వర్కర్లు జ్యోతి, విజయబాబు, సంధ్యారాణి, దానమ్మ, గీత, శిరీషరాణి, సీయోను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎస్‌పి ఆవల శ్రీనివాసరావు

గంటల వ్యవధిలో తల్లిదండ్రులకు అప్పగింత

ప్రజాశక్తి - రేపల్లె

తప్పిపోయిన బాలికను కొద్ది గంటల వ్యవధిలోనే పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. పట్టణంలోని 24వ వార్డుకు చెందిన ఆవులమంద రాములమ్మ ఈనెల 2న తన కుమార్తె కరుణ (11) స్కూల్‌కు వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదు చేశారు. బాలిక అదృశ్యం కేసును ఎస్పీ తుషార్ డూడీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు. డిఎస్పి ఆవల శ్రీనివాసరావు, సిఐ మల్లికార్జునరావు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సిసి కెమెరాల ఆధారంగా బాలిక నేతాజీ నగర్‌లోని సచివాలయంలో ఉన్నట్లు గుర్తించారు. బాలికను ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ స్కూల్ నందు విద్యార్థుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారి ప్రవర్తనపై నిఘా ఉంచాలని పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. గంటల వ్యవధిలో కేసును చేదించి బాలికను తల్లిదండ్రులు చెంతకు చేర్చిన డిఎస్పి ఆవల శ్రీనివాసరావు, సిఐ మల్లికార్జునరావు, కానిస్టేబుళ్లు రాంబాబు, వీరాంజనేయులు, పూర్ణచంద్రరావు, బుజ్జిబాబు హొంగార్డు బాలకృష్ణను ఎస్పీ అభినందించారు.

వాహనం దగ్ధం

ప్రజాశక్తి - కొల్లూరు

కొల్లూరు గ్రామం దళిత వాడకు చెందిన బుర్రి జగజ్జీవనరావుకు చెందిన రూ.6లక్షల విలువైన వాటర్ క్యాన్లు రవాణా చేసే టాటా ఎసి వాహనాన్ని బుధవారం వేకువ జామున గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారని బాధితుడు తెలిపారు. తాను గత 20 ఏళ్ల నుండి టిడిపిలో క్రియాశీలకంగా వివిధ పదవుల్లో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం తాను బాపట్ల పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా కొనసాగుతున్నట్లు తెలిపారు. తన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నట్లు తెలిపారు. వాహనం దగ్ధమవడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నట్లు తెలిపారు.

నీళ్లు వెళ్లే దారి లేక ఇబ్బందులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలులోని అద్దేపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 467లో ఉన్న మాలకోడు చెరువు వర్షపు నీటికి నిండిపోయింది. ఆ నీళ్లు బయటకు వెళ్లే మార్గం లేక ఆకులు, అలములు కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతుంది. ఎక్కువ కాలం చెరువులో నీళ్లు నిలిచి ఉండటంతో దోమలకు ఆవాసంగా మారింది. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆ ప్రాంత వాసులకు రాత్రి వేళల్లఓ కంటిమీద కునుకు లేదని వాపోతున్నారు. ఈ సర్వే నెంబర్లో సుమారు రెండెకరాల ప్రభుత్వ భూమిగా ఉండేది. దీనిలో కొందరు ఆక్రమించుకొని నివాస గృహాలు ఏర్పాటు చేసుకున్నారు. వారికి ప్రభుత్వం నివాస ధ్రువీకరణ పత్రాలు అందజేసింది. మిగిలిన 50 గంటలకు పైగా మాలకోడు చెరువు ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. గతంలో ఈ చెరువులో రజకులు బట్టలు ఉతికి వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేవారు. కాలక్రమేణ ఆక్రమణకు గురికావడంతో ఉన్న చెరువుకు చుట్టుపక్కల పెద్ద పెద్ద చెట్లు పెరిగాయి. నీరు బయటకు వెళ్లే మార్గాన్ని కూడా ఆక్రమించుకోవడంతో నీరు వెళ్లే మార్గం



మురుగునీటితో పేరుకున్న అద్దేపల్లి లోని మాలకోడు చెరువు

లేక అక్కడే నెలలు తరబడి నీళ్లు నిల్వ ఉంటున్నాయి. చుట్టుపక్కల గ్రామస్తులకు అంటూ రోగాలకు నిలయంగా మారింది. చెరువులోకి ఇచ్చే వర్షపు నీరు అద్దేపల్లి రహదారి కిందగా ఉన్న తూముల ద్వారా కనగాల అప్లుయెంట్ మురుగు కాలువలోకి వెళ్ళేవి. అయితే ఈ తూములున్న ప్రాంతాన్ని కొందరు ఆక్రమించుకోవడంతో తూములు కాస్త పూడిపోయాయి. ఈ చెరువులోకి వచ్చే వర్షపు నీరు ఎటు వెళ్లే మార్గం లేదు. కాలక్రమంగా ఎండిపోవడం తప్ప మరో పరిస్థితి లేదు. ఈ చెరువు ఆనుకొని ఎస్టీ కాలనీ ఉంది. ఎస్టీ కాలనీ వాసులకు చెరువులో నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందడంతో నిత్యం చిన్నపిల్లలు, వృద్ధులు విష జ్వరాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేకసార్లు ఈ చెరువుపై అధికారులు దృష్టిసారించి నీరు బయటకు వెళ్లే మార్గాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించిన పట్టించుకున్న వినే నాధుడే లేడని వాపోతున్నారు. ఇప్పటికే భట్టిప్రోలులో మురుగు నీరు పారుదల అయ్యే వసతి లేక ఎక్కడికి అక్కడ మురుగు నీరు నిలబడి ప్రజలకు అంటు రోగాలకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువుల నీరు అధికమైన సమయంలో చుట్టుపక్కలున్న గృహాలు కూడా చెరువులోకి విరిగి పడిపోయే ప్రమాదం పొంచి ఉందని, దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని కోరుచున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి మాష్జీ నాయక్ మాట్లాడుతూ మాలకోడు చెరువు ద్వారా ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు, సమస్య తన దృష్టికి రాలేదన్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నానో యూరియాతో అధిక దిగుబడులు



పొలం పిలుస్తోందిలో ఎఒ హేమంత్ భరత్ కుమార్

ప్రజాశక్తి - అమృతలూరు

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు నానో యూరియా వినియోగించుకోవడం వలన నైట్రోజన్ వినియోగ సామర్థ్యాన్ని ఘనంగా పెంచుతుందని ఎఒ హేమంత్ భరత్ కుమార్ సూచించారు. మండలంలోని గోవాడ, యలవర్రు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు ఎవరూ ఎరువుల కొరకు ఆందోళన చెందవద్దని అన్నారు. ఎరువులన్నీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూరియా రెండు రోజుల్లో అన్ని సొసైటీలు, అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉంటుందని చెప్పారు. నానో యూరియా, నానో డిఎపి గురించి రైతులకు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో యూరియా బస్తాల కన్నా నానో యూరియా వినియోగించుకోవడం మంచిదని తెలిపారు. మొక్కల పెరుగుదల, ధారాళమైన దిగుబడి మెరుగు పరుస్తుందని తెలిపారు. సాధారణ యూరియాపై ఆధారపడటం తగ్గిస్తే ఖర్చు తగ్గిస్తుందన్నారు. భూమిలో కరగకుండా ఉన్న నైట్రోజన్‌ను కరిగించి మట్టి నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. ఒక ఎకరాకు 500ఎంఎల్ నానో యూరియా సరిపోతుందని తెలిపారు. నానో డిఏపి నత్రజని, భాస్వరం అందించే ఒక ద్రవ ఎరువు అన్నారు. కార్యక్రమ%శీ%లో ఎఇఒ డి మాధవి, కె తిరుపతమ్మ, విఎఎ టి నందిని, బి భాస్కర్ పాల్గొన్నారు.

అద్దంకి : ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని రామయాపాలెం, తిమ్మయపాలెం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు సాగు చేసిన పంటలు నమోదు చేయించుకోవాలని సూచించారు. బర్లీ పొగాకు సాగు నిషేధం విధించారని తెలిపారు. ఎవరూ సాగు చేయవద్దని అన్నారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యాన అధికారిణి ఎస్ దీప్తి మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజిలకు ప్రభుత్వం రాయితీ అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో విఎఎ రాము, ఎఇఒ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అద్దంకి ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ

టిడిపి నాయకుడు పిచ్చయ్య మృతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి



పిచ్చయ్య (ఫైల్ ఫోటో)

మండలంలోని గుల్లపల్లికి చెందిన టిడిపి నాయకుడు కాటూరి పిచ్చయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. గ్రామంలో టిడిపి అభ్యున్నతికి విశేష సేవలు అందించారు. ఆయన మృత దేహానికి మంత్రి అనగాని సత్య ప్రసాద్, మంత్రి సోదరులు శివప్రసాద్ శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుమారులు తెలుగు యువత నాయకులు కాటూరు ఏడుకొండలు, కాటూరి నాగేశ్వరరావుకు సానుభూతి తెలిపారు. టిడిపి మండల నాయకులు పూషడపు కుమారస్వామి, మల్లాది రామకృష్ణ తదితరులు నివాళులర్పించారు. చెరుకుపల్లిలో 40ఏళ్ల నుండి మిలిటరీ భోజనం హెూటల్ పిచ్చయ్యగా ఆయన సుపరిచితులు. బుధవారం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.



శిక్షణకు హాజరైన ఎంపీటీసీ, సర్పంచ్, కార్యదర్శులు

సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల, పంచాయతీ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపిపి డివి లలిత కుమారి అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ బుధవారం నిర్వహించారు. ఈ పంచాయతీ పురోగతి సూచిక శిక్షణలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం సచివాలయాల ఏర్పాటుతో గ్రామ స్థాయిలో అన్ని శాఖల అధికారులు ఉన్నారని, ఆయా డేటా నందు సరైన సమాచారం పొందుపరిచి పంచాయతీ పురోగతి సూచిక నందు పంచాయతీలకు అవార్డులు వచ్చేలా చూడాలని అన్నారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో సర్పంచులు, ఎంపిటిసిలు హాజరు కావడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఇన్చార్జి ఎంపిడిఒ విజయబాబు మాట్లాడుతూ అన్ని శాఖలకు పంచాయతీ సూచికనందు భాగస్వామ్యం ఉందని, సంబంధిత డేటాలో అడిగే ప్రశ్నలు ఆయా శాఖలకు చెందినవని, సరైన సమాధానాలు ఇస్తేనే మండల, జిల్లా స్థాయిలో వాటికి ఆమోదం లభిస్తుందన్నారు. పంచాయతీ సూచిక ర్యాంకులు ఆధారంగా పంచాయతీలకు రివార్డులు లభిస్తుందని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లుగా వక్కలగడ్డ సురేష్, దోమా ఉదయ భాస్కర్ శిక్షణ కొనసాగించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు



ఉపాధ్యాయురాలు రోజా రమణి

విద్యాశాఖ ప్రకటించబడిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025కు మండలంలోని వెల్లటూరు (ఎల్ఇ) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఓలేటి రోజా రమణి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు మండలంలోని ఉపాధ్యాయులు, అధికారులు అభినందనలు తెలిపారు. రోజా రమణి అవార్డును ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదగా అందుకోనున్నట్లు ఎంఇఒ పులి లాజర్, నీలం దేవరాజ్ తెలిపారు.

అద్దంకి : మండలం నుండి నలుగురు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. అద్దంకి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న డిఎస్ పద్మావతి, తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రంగిశెట్టి శ్రీనివాసరావు, చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు బొడ్డు చిన అంకారావు, మోదేపల్లి ప్రాథమిక పాఠశాల ఎస్‌జిటి యు రాజశేఖర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. డోలా సువర్ణ పద్మావతి అద్దంకి బాలుర ఉన్నత పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దారు. విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించడం, క్రమశిక్షణ పెంచడం, 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడం వంటి విజయాలు సాధించారు. ఆర్ శ్రీనివాసరావు, బిసిహెచ్ అంకారావు, యు రాజశేఖర్ వారి సబ్జెక్టుల్లో విద్యార్థులను బాగా తీర్చిదిద్దారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వీరిని చీరాల ఉప విద్యాశాఖ అధికారి డి గంగాధరరావు, ఎంఇఒ కెవి శ్రీనివాసరావు అభినందించారు.

పంగులూరులో కో ఆపరేటివ్ బ్యాంకు ఏర్పాటు

డిసిసిబి చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య

ప్రజాశక్తి - పంగులూరు

మండల ప్రజలు, రైతులు కోరిక మేరకు త్వరలో కోఆపరేటివ్ బ్యాంకు బ్రాంచిని ఏర్పాటు చేస్తామని డీసీసీబి చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య అన్నారు. డిసిసిబి బ్యాంకు బాగుంటే సొసైటీలు బాగుంటాయని అన్నారు. సొసైటీలు బాగుంటే రైతులు బాగుంటారని, రైతులు బాగుంటే దేశం బాగుంటుందని అన్నారు. సొసైటీలు, రైతులు బాగుండటానికి రైతులు కృషి చేయాలని అన్నారు. మండలంలోని తూర్పు కొప్పెరపాడు సొసైటీ అధ్యక్షుడు గొల్లపూడి ఆంజనేయులు ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన సభలో ఆయన మాట్లాడారు. జిల్లా బ్యాంక్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు రూ.3,500 కోట్ల వ్యాపారం జరుగుతుందని అన్నారు. రూ.2,500 కోట్ల డిపాజిట్లు ఉన్నాయని చెప్పారు. వ్యాపారాన్ని రూ.4 వేల కోట్లకు చేర్చేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అందుకోసం జిల్లాలోని కో ఆపరేటివ్ బ్యాంకు సిబ్బంది, సొసైటీ కమిటీలు కృషి చేయాలని కోరారు. జిల్లాలో 173 సొసైటీలు ఉండగా అందులో ఎనిమిది సొసైటీల పరిస్థితి బాగాలేదని, భవనాలు శిథిలావస్థకు వచ్చాయని తెలిపారు. అందులో తూర్పు కొప్పెరపాడు సొసైటీ కూడా ఉందని అన్నారు. త్వరలోనే ఈ ఎనిమిది సొసైటీలకు నూతన భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న డిసిసిబి చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య

రైతులకు ఒక్కొక్కరికి గరిష్టంగా ఇచ్చే రుణం ప్రస్తుతం రూ.20 లక్షలు కాగా దానిని రూ.30 లక్షలకు పెంచామని తెలిపారు. రైతులకు రుణాలు పెంచడం వలన ఉపయోగం జరుగుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని శోభన్ సొసైటీలో ఇన్ బ్యాలెన్స్ ఉందని, సిబ్బంది వాటిని సరిచేయడానికి కృషి చేయాలని కోరారు. జిల్లా కార్యాలయంలో పేపర్ వర్క్ అంటూ లేకుండా ఈ ఆఫీసు స్టార్ట్ చేశామని తెలిపారు. ఇక ఆన్లైన్లోనే పనులు జరుగుతాయని చెప్పారు. స్వర్ణోత్సవ డిపాజిట్ స్కీంను రూ.100 కోట్లతో ప్రారంభించామని తెలిపారు. దీని రానున్న కాలంలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తాను ఏనాడు రాజకీయ పదవులు ఆశించలేదని, మొదటి నుండి పార్టీకి చేసిన సేవ ఈ పదవి రావటానికి కారణమని చెప్పారు. ఈ పదవిని స్వప్రయోజనాల కోసం కాకుండా జిల్లాలోని రైతుల ప్రయోజ నాలకు, వ్యవ సాయ అభివృద్ధికి ఉపయోగి స్తానని హామీ ఇచ్చారు. సొసైటీ అధ్యక్షునిగా నూతన బాధ్యతలు స్వీకరించిన గొల్లపూడి ఆంజనేయులు మాట్లాడుతూ సొసైటీ భవ నం శిథిలావస్థకు చేరిందని, వర్షం కురిస్తే ఆఫీసుతోపాటు ఎరువులు నిలువచేసే గది కూడా పూర్తిగా తడిసిపోతుందని అన్నారు. ఎరువులు తడిసిపోవడం వలన చాలా నష్టం జరుగుతుందని చెప్పారు. నూతన భవనాన్ని నిర్మించేందుకు చైర్మన్ సహకరించాలని కోరారు. అంతకు ముందు సొసైటీ అధ్యక్షునిగా గొల్లపూడి ఆంజనేయులు, సభ్యులు కోమటి ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. సభకు పూనాటి రామాంజనేయులు అధ్యక్షత వహించారు. సభలో టిడిపి మండల అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, సీనియర్ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, కర్రీ వెంకట సుబ్బారావు, గుర్రం ఆదిశేకర్ ,గొల్లపూడి దశరథ, రావినూతల బ్రాంచ్ మేనేజర్ పఠాన్ రెహమాన్, ఏనుగుపాటి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ పెంట్యాల సుబ్బారావు, ఓబుల్‌రెడ్డి, మండలంలోని సొసైటీ అధ్యక్షులు అల్లమనేని బ్రహ్మానంద స్వామి, భక్తులు వెంకట్రావు, చిలుకూరి కోటయ్య, బెల్లంకొండ దశరథ పాల్గొన్నారు.



బీరువ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ దేవరాజ్

బీరువా బహూకరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఈనెల 5న జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భోగేశ్వరపేటలోని ఎపి మోడల్ ప్రాథమిక పాఠశాల (బిఆర్)కు దాతలు బీరువాను బహుకరించారు. ఉపాధ్యాయ సిబ్బంది సౌకర్యార్థం ఫైల్స్ స్టోరేజ్, ఇనుప బీరువాను దాతలు సమకూర్చుకోవటం అభినందనీయమని ఎంఇఒ నీలం దేవరాజ్ అన్నారు. బీరువాను ఆయన ఆవిష్కరించారు. ఒక్కొక్కటి రూ.10వేల విలువ గల ఆరు అడుగుల ఈ ఐరన్ సేఫ్‌ను కీర్తిశేషులు మద్దుల భాస్కర రావు జ్ఞాపకార్థం సతీమణి ఉదయశ్రీ, తనయుడు మద్దుల సోమశేఖర్ సంయుక్తంగా పాఠశాలకు సమకూర్చారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సుసంపన్నానికి దాతల సహకారం ఎంతో మేలు చేస్తుందని అన్నారు. దాతలను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ వనరుల సంరక్షణ, అభివృద్ధి సమాజంలోని ప్రతి పౌరునికి ముఖ్య బాధ్యత అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వై రమా కుమారి, ఆత్మూరి సుబ్బారావు, వాణిశ్రీ, స్థానిక కెవి హెూమియో క్లినిక్ వైద్యులు కె శివరామకృష్ణ పాల్గొన్నారు.

బస్సు షెల్టర్ నిర్మాణానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని పసుపుగల్లులో ఆగస్టు 26న రెవెన్యూ అధికారులు, కార్యదర్శి పోలీసు బందోబస్తుతో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 168, 169లో ఆక్రమించి నిర్మించిన దుకాణాలు తొలగించారు. ఈ స్థలం ప్రభుత్వ భూమి అని, ఎవరు ఆక్రమించరాదని సర్పంచి వరగాని బాలసుందర రావు, విఆర్ఒ గురవయ్య, కార్యదర్శి ఎస్‌కె మౌలాలి సమక్షంలో బుధవారం ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమి 168, 169 సర్వే నంబర్‌లో బస్సు షెల్టర్ నిర్మించాలని పసుపు గల్లు, చింతలపూడి గ్రామాల ప్రజలు ఇన్చార్జి ఎంపిడిఒ ఎస్‌కె అబ్దుల్ రహీంకు వినతి పత్రం ఇచ్చారు. దీనికి స్పందించిన రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఆ స్థలంలో ప్రజల సౌకర్యార్థం బస్సు షెల్టర్ నిర్మాణం కోసం ప్రొక్లైన్‌తో గుంతలు తీసి బస్ షెల్టర్ నిర్మాణంకు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వరగాని బాలసుందరరావు, ఎంపీటీసీ దాసరి పెద్ద అంజయ్య, సర్వేయర్ ఎం ఝాన్సీ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- కొత్తగొల్లపాలెం నీటి పథకానికి రూ.25 లక్షలు
- డిఎంఎఫ్ నిధులు మంజూరు చేసిన కలెక్టర్
- కొత్తగొల్లపాలెం ప్రజలకు త్రాగునీటి ఊరట

ప్రజాశక్తి - వేటపాలెం, చిన్నగంజాం

చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెం గ్రామ ప్రజల ఏళ్లనాటి త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. సిఎం చంద్రబాబు హామీతో, శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు చొరవతో ప్రభుత్వం తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు కలెక్టర్ జె వెంకట మురళి రూ.25లక్షల డీఎంఎఫ్ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 1న సిఎం చంద్రబాబు నాయుడు పెద్దగంజాం పంచాయితీలోని కొత్త గొల్లపాలెంలో పర్యటించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గ్రామంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన సీఎం చంద్రబాబు నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నిధులతో గ్రామంలో పైప్‌లైన్ విస్తరణ, ఇంటింటికీ త్రాగునీరు అందేలా చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించాయి. డీఎంఎఫ్ నిధులు కలెక్టర్ ఆమోదించడంతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నీరు చేరనుంది. ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుండటంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ 'మా ఊరిలో నీటి సమస్య చాలా సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతోంది. నేడు అది శాశ్వతంగా పరిష్కారం అవుతోంది. గత వైసిపి ప్రభుత్వంలో నీటి సమస్య పట్టించుకున్న నాథుడే లేడు' అన్నారు. ఇంటింటికి కుళాయితో నీటి సరఫరా చేసేలా కృషి చేసిన సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రకృతి సాగు పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - అద్దంకి

తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా పంట సాగు చేసినప్పుడే రైతు నష్టపోకుండా ఉంటాడని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మినుము, పెసర, మొక్కజొన్న పంటలు, బోర్ల కింద వరి నాట్లు వేసిన పంటలను ఆయన పరిశీలించారు. పంటలకు చీడపీడలు ఇటీవల సంభవిస్తున్నాయని అన్నారు. వెంటనే గుర్తించి తగు మోతాదులో నీటి మందు పిచికారీ చేస్తే పంట మరింత ఏపుగా పెరుగుతుందన్నారు. దిగుబడి ఎక్కువ వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ అధికారులు సూచించిన పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన దిగుబడులు వస్తాయని అన్నారు.

మొక్కజొన్న సాగులో మెళుకువలు

మండలంలో మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు 30 నుండి 50 రోజుల్లోపు పైరులో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉండి అపార నష్టం కలుగజేస్తుందని తెలిపారు. ఈ దశలో కత్తెర పురుగు నివారణకు ఎమామేక్టిన్ బెంజోయేట్ మందును 0.4 గ్రాములు లేదా స్పైనోసాడ్ 45 శాతం ఎస్సి 0.3 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి ఆకు సుడులు బాగా తడిచే టట్లు పిచికారి చేయాలన్నారు.

పెసరలో ఇనుప లోపం

అధిక వర్షాల వలన మినుము, పెసర, కంది పైరులో ఆకులు పసుపు పచ్చగా మారితే ఇనుప లోపంగా పరిగణించి లీటరు నీటికి అన్నభేది 5 గ్రాములు, 0.5 గ్రాముల నిమ్మ ఉప్పు కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని సూచించారు.

పూత దశలో మినప, పెసర సాగు

ఖరీఫ్‌లో విత్తిన మినుము, పెసర పూతదశలో ఉంది. ఈ దశలో 'మారుకా' గూడుపురుగు ఆశించే అవకాశం ఉంది. పురుగు ఉధృతి అధికంగా ఉంటే లీటరు నీటికి నొవాల్యురాన్ 1.0 మిల్లీలీలరు లేదా స్పైనోసాడ్ 0.3 మిల్లీలీటర్లు లేదా ఫ్లూబెండియమైడ్ 0.2 మిల్లీలీటర్లు లేదా రైనాక్సిపైర్ 0.3 మిల్లీలీటర్లు పిచికారి చేసి ఈపురుగు నివారించుకోవచ్చని తెలిపారు. అవసరమైతే వారం రోజుల తరువాత మరలా మందు మార్చి పిచికారి చేయాలని, దీనివల్ల తెగుళ్ల నివారణ సాధ్యమని రైతులకు సూచించారు.

బోర్ల కింద వరి సాగు

వరిలో కాండం తొలుచు పురుగు ఆశించడం వలన మొక్కలోని మొవ్వు చనిపోయి చేతితో లాగితే సులభంగా ఊడివస్తుంది. ప్రతి చదరపు మీటరుకు ఒకకాండం తొలుచు పురుగు గుడ్ల సముదాయం లేదా ఒక ఆడరెక్కల పురుగు లేదా 5శాతం చనిపోయిన మొవ్వులు గమనించిన వెంటనే క్లోరిపైరిఫాస్ 2.5 మిల్లీలీటర్లు లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 0.3 మిల్లీలీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు.



భూమి పరిశీలిస్తున్న డిప్యూటి కలెక్టర్ లవన్న

దళితుల స్మశాన భూమి పరిశీలన

ప్రజాశక్తి - సంతమాగులూరు

దళితుల స్మశాన భూములు ఆక్రమించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న తెలిపారు. మండలంలోని గురిజేపల్లి సర్వేనెంబర్ 120/4లో ఎ1.28 సెంట్ల దళితుల స్మశాన భూమిని ఆయన బుధవారం పరిశీలించారు. ఆ భూమిని సర్వే చేయించి, స్మశాన భూమిలో చుట్టుపక్కల ఉన్న గ్రానైట్ క్వారీల బండలు తొలగించి హద్దురాళ్ళు వేయించారు. గురిజేపల్లిలో గ్రానైట్ క్వారీల ప్రక్కనే దళితుల స్మశాన భూమి ఉండడంతో గ్రానైట్‌కు మంచి గిరాకీ ఏర్పడిందని అన్నారు. చుట్టుపక్కల గ్రానైట్ క్వారీల వారు తమ వ్యర్థాలు స్మశానంలో పడవేస్తున్నారు. దీంతో గ్రామానికి చెందిన దళిత నాయకుడు రాయిపూడి కోటి స్వామి స్మశానం ఆక్రమణకు గురవుతుందని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దారు కె రవిబాబు, ఆర్ఐ రామారావు, విఆర్ఒ సుభాని, పంచాయతీ కార్యదర్శి మోహన్ చంద్, సర్పంచి దమ్ము వెంకటరమణ, శ్రీనివాస రావు, మాజీ సర్పంచి పి వీరయ్య, సర్వేయర్లు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న చైర్మన్ సాంబశివరావు

క్రీడాకారుడు గోపీరాజుకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చీరాల

తెలంగాణ రాష్ట్ర సాయి స్పోర్ట్స్ అకాడమీలో అథ్లెటిక్స్ కోచింగ్ తీసుకుంటున్న క్రీడాకారుడు గోపిరాజు కోచింగ్ కొనసాగించేందుకు అవసరమైన ఆర్థిక సహాయంను మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు బుధవారం అందజేశారు. తన చాంబర్లో క్రీడాకారుడు గోపిరాజుకు సహాయం అందజేశారు. చినగంజాం మండలం సోపిరాలకు చెందిన యువకుడు యలవల గోపిరాజు క్రీడా రంగంలో ప్రతిభ కనబరుస్తున్నాడు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడం అందరి బాధ్యతగా పేర్కొంటూ గోపిరాజు వంటి యువకులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ సుబ్బారావు, శరత్, వడ్లమూడి నాగరాజు తదితరులు గోపిరాజును అభినందించారు. గ్రామీణ ప్రాంతాల నుంచే అనేక మంది ప్రతిభావంతులు ఉన్నారని, వారికి తగిన ప్రోత్సాహం లభిస్తే మరిన్ని విజయాలు సాధించగలరని పేర్కొన్నారు.

మసీద్ వద్ద బార్ షాప్ తొలగించాలి

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని ప్రధాన కూడలిగా ఉన్న మసీదు సెంటర్లో పవిత్ర మైన మసీద్, పాఠశాల, కళాశాల, ఆసుపత్రి వంటి సముదాయంలో నిత్యం రద్దీగా ఉండే చోట మద్యం దుకాణం ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని, తక్షణమే అధికారులు బారుషాపును తొలగించాలని సామాజిక కార్యకర్త సర్వేశెట్టి సుబ్బరామయ్య కోరారు. పవిత్ర ప్రదేశాల వద్ద మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వడం విచారకరమని అన్నారు. ఎక్సైజ్ అధికారులు నిబంధనలు పాటించకుండా ఇలాంటి వారికి అనుమతులు ఇవ్వడం ప్రజలను మద్యానికి అలవాటు పడేలా చేసి కుటుంబాలను నాశనం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆ మద్యం దుకాణాన్ని వేరే ప్రదేశానికి మార్చాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో యూరియా కొరత లేదు

కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆమె భరోసా ఇచ్చారు. రైతులను భయానికి గురి చేసేలా వ్యాపారులు ఎవరైనా ప్రవర్తించినా, అక్రమంగా యూరియాను నిల్వ చేసినా, పక్కదారి పట్టించినా పీ.డీ. యాక్ట్ ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల స్థాయి అధికారులను ఆమె ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ .ఆర్. గోపాలకృష్ణ, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయనిర్మల, ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. మార్కాపురం సబ్ కలెక్టర్ సహా దిత్ వెంకట త్రివినాగ్, ఆర్డీవోలు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబరు నెలకు 4273 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదించామని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 5155 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాకు సరఫరా చేసిందన్నారు. ఇందులో 70 శాతం మార్క్ఫెడ్ ద్వారా, 30 శాతం ప్రైవేట్ డీలర్స్ ద్వారా రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, రైతులకు ఈ విషయంపై స్పష్టమైన అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేటు డీలర్లతో జిల్లాస్థాయిలో తాను కూడా ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. యూరియా అందటంలో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకు వచ్చేలా కలెక్టర్ కార్యాలయంలో 83310 57078 నెంబర్ తో ప్రత్యేక కాల్ సెంటరును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతులు

పరిశ్రమల ఏర్పాటు అనుమతుల కోసం సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను గడువు తేదీ వరకు వేచి ఉండకుండా త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలోని వివిధ పరిశ్రమలకు చెందిన 149 క్లెయిములకుగాను రూ.3.25 కోట్ల రాయితీలను కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మంజూరు చేశారు. సమావేశంలో ఎపి సిపిడిసిఎల్ ఎస్.ఈ. కట్టా వెంకటేశ్వర్లు, నాబార్డ్ డిడిఎం రవికుమార్, ఎల్‌డిఎం రమేష్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ మదన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె. వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'నిమజ్జనం'లో పటిష్ట భద్రత: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా


నిమజ్జనం సందర్భంగా పోలీసుల బందోబస్తు

బాపట్ల జిల్లావ్యాప్తంగా గణేశుని ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్‌డూడి ఆదేశాల మేరకు వినాయక విగ్రహాల ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రత్యేక భద్రతా చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తుషార్‌డూడి వెల్లడించారు. ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, డ్రోన్ల సాయంతో ఊరేగింపు మార్గాలు, నిమజ్జన స్థలాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. నిమజ్జనాల సమయంలో జనసందోహం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.

పెరిగిన 30 ఎంబిబిఎస్ సీట్లు

మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్‌కుమార్ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు వైద్య కళాశాలకు 30 ఎంబిబిఎస్ సీట్లు పెరిగాయని, దీంతో మొత్తం 150 సీట్లు అందుబాటులోకి వచ్చాయని ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం 120 సీట్లు ఉండగా అదనంగా మరో 50 ఇవ్వాలని నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కు ప్రతిపాదనలు పంపామన్నారు. పూర్తి స్థాయి పరిశీలన అనంతరం ఎన్ఎంసి 30 సీట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ పెంపు రాష్ట్ర విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. జాతీయ కోటాలో 22 సీట్లు, రాష్ట్ర కోటాలో 128 సీట్లు అందుబాటులో ఉంటాయన్నారు. సీట్ల పెంపు కోసం కషి చేసిన సిబ్బందికి, ప్రొఫెసర్లు, సిబ్బందికి ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌కుమార్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు అభినందనలు తెలియజేశారు.

జోనల్ రైల్వే సమావేశంలో ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


రైల్వే మీటింగ్‌లో ఎంపీ మాగుంట

దక్షిణ మధ్య రైల్వే జోనల్ రైల్వే సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. తొలుత దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాత్సవను ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ పరిధిలో పలు రైల్వే సమస్యలను ఎంపి మాగుంట సమావేశంలో చర్చించారు. సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభా వికాసానికి కళా ఉత్సవాలు దోహదం

ఎస్పీ ఏఆర్.దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ


కళా ఉత్సవ్‌లో పాల్గొన్న ఎస్పీ దామోదర్


కళాకారులతో ఎమ్మెల్యే జనార్ధన్

విద్యార్థులలోని ప్రతిభను వెలికితీసి, సృజనాత్మకతను పెంపొందించేందుకు కళా ఉత్సవాలు ఒక గొప్ప వేదికగా నిలుస్తాయని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్.దామోదర్ అన్నారు. బుధవారం రిమ్స్‌ఆడిటోరియంలో రెండు రోజుల పాటు జరిగిన నవోదయ విద్యాలయాల రీజినల్ స్థాయి కళా ఉత్సవ్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హైదరాబాద్ రీజియన్ పరిధిలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి, అండమాన్-నికోబార్ ప్రాంతాల నుండి 165 మంది విద్యార్థులు, అధ్యాపకులు ఈ వేడుకలకు తరలివచ్చి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భారతదేశ సంస్కతి, సంప్రదాయాలకు నిలువుటద్దాలుగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివద్ధికి దోహదపడతాయన్నారు. చదువుతో పాటు కళా నైపుణ్యం పెంపొందించుకునే అవకాశాన్ని ఇస్తాయని, వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఒకే వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించడం విశేషం అని ప్రశంసించారు. కళా ఉత్సవ్ విజయవంతం కావడానికి కషి చేసిన ఉపాధ్యాయులు, నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమానికి హాజరైన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా కళలకు నిలయం అని పేర్కొన్నారు. విద్యతో పాటు కళలు, క్రీడలు విద్యార్థుల సమగ్ర వికాసానికి తోడ్పడతాయన్నారు. ఈ సందర్భంగా కాసర్గోడ్ క్లస్టర్ విద్యార్థుల కథాకళి ఛాయానత్యం, హైదరాబాద్ విద్యార్థినుల నసింహావతార ఘట్టం, త్రిసూర్ క్లస్టర్ మోహినీయాట్టం – కథాకళి, బీజాపూర్ విద్యార్థినుల 'కంగీలో' నృత్యం, కర్ణాటక విద్యార్థినుల 'గండుకలే' నత్యం ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. సోలో విభాగంలో కర్నూలు విద్యార్థి చరణ్, విజయనగరం విద్యార్థిని లక్ష్మీ పావని, చామరాజు నగర్ విద్యార్థిని పద్మిని, కర్నూలు విద్యార్థిని అంజనా ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. థియేటర్ విభాగంలో మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, మొబైల్ వ్యసనం, వద్ధాశ్రమాలపై సామాజిక నాటకాలు సందేశాత్మకంగా నిలిచాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు, మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ వి.యమ్.సి. మెంబర్ ఎం.వరలక్ష్మి మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో పలు కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల మేరకు పనిచేయండి

- నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కృషి
- అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


పేర్లమాన్యం యుపిహెచ్‌సి వైద్యాధికారి వరుణ్‌తేజకు క్వాలిటీ అస్యూరెన్స్ సర్టిఫికెట్‌కు అందజేస్తున్న కలెక్టర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా జిల్లా క్వాలిటీ అస్యూరెన్స్ కమిటీ సభ్యులకు సూచించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా క్వాలిటీ అస్యూరెన్స్ కమిటీ సమావేశం ఛైర్‌పర్సన్, కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఏరియా ఆసుపత్రులు సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్యమందిరాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచించిన నిబంధనల మేరకు పనిచేయాలన్నారు. ముఖ్యంగా ఓపి, లేబర్ రూమ్, చిన్నపిల్లలు, గర్భిణీల వార్డు, మందులు ఇచ్చే విభాగం, పరిపాలన విభాగాలు క్వాలిటీ అస్యూరెన్స్ కమిటీ ఇచ్చిన లక్ష్యాల ప్రకారం పనిచేయాలన్నారు. 2025-26 సంవత్సరానికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయటానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసి ప్రతి నెల సాధించాలన్నారు. కార్యక్రమ ప్రకారం గర్భిణీల విభాగం, ప్రసవ పూర్వ, అనంతరం సేవలను నాణ్యమైన దిశగా అందించి మాతృ మరణాలను నివారించాలని ఆదేశించారు. మస్కన్ కార్యక్రమం ప్రకారం అన్ని ప్రభుత్వ వైద్య ఆసుపత్రులు, జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో నవజాత శిశువుల వ్యాధులు, మరణాలను నివారించవచ్చన్నారు. జిల్లా ఆసుపత్రుల సర్వీసుల సమన్వయకర్త, వైద్యకళాశాల ప్రిన్సిపల్, సూపరింటెండెంట్, డిఎంహెచ్ఒ సమన్వయంతో అన్ని ప్రభుత్వ వైద్య సంస్థలలో క్వాలిటీ అస్యూరెన్స్ కమిటీ నిబంధనల మేరకు సక్రమంగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో క్వాలిటీ అస్యూరెన్స్ కమిటీకి సంబంధించిన వివరాలను క్వాలిటీ టీమ్ జిల్లా మేనేజర్ కష్ణప్రసాద్, మురళీకష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ 27 మంది వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పిలకు క్వాలిటీ అస్యూరెన్స్ సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస నాయక్ కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రోగ్రామ్ ఆఫీసర్స్, పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పెంచాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా


ప్రకృతి వ్యవసాయ విధానాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పెంచి ప్రజలు వాటిని వినియోగించి ఆరోగ్యాన్ని కాపాడుకునేలా సంబంధిత శాఖలు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్య ప్రకతి వ్యవసాయ విభాగం, డి ఆర్ డి ఏ -వెలుగు వారు సమన్వయంతో ప్రతి మండల కేంద్రంలో, జిల్లా కేంద్రంలో ప్రకతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను ప్రారంభించాలన్నారు. పురుగుమందు అవశేషాలు లేని ఆరోగ్యకరమైన ఆకుకూరలు, కూరగాయలు, ఆహారధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనెలు మొదలగు గృహ వినియోగానికి అవసరమైన అన్ని ఉత్పత్తులను ప్రకతి వ్యవసాయం చేసే రైతుల నుండి సేకరించి ఈ కేంద్రంలో విక్రయించాలని ఆయన తెలిపారు. విత్తనం విత్తిన దగ్గర నుండి పంట ఇంటికి వచ్చేవరకు ప్రకతి వ్యవసాయ విధానంలో పండించిన పంటలకు రైతు సాధికార సంస్థ ద్వారా ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆర్గానిక్ సర్టిఫికేషన్ పొందిన వారి నుండి మాత్రమే ఈ ఉత్పత్తులను సేకరించాలని తెలిపారు. ప్రజలు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఉపయోగించుట ద్వారా క్యాన్సర్ మధుమేహం, రక్తహీనత మరియు సంతానలేమి వంటి అనేక అనారోగ్యాల నుండి రక్షణ పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా ప్రకతి వ్యవసాయ విభాగం ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై కలెక్టర్ జె. వెంకట మురళి సంబంధిత అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకతి వ్యవసాయ సంక్షిప్త మార్గదర్శిని, ప్రకతి వ్యవసాయ విధానాల కరపత్రాలను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఉద్యానవన శాఖ అధికారి షేక్ కలీం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్, ప్రకతి వ్యవసాయ విభాగం అడిషనల్ డి పి యం జె. మోహన్, డి ఆర్ డి ఎడిపియం సరిత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.